

రామచంద్రాపురం : భారతీనగర్‌లో దరఖాస్తులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


జహీరాబాద్ మండలం హుగ్గెల్లిలో దరఖాస్తుల స్వీకరణ తీరును పరిశీలిస్తున్న ఆర్డీవో వెంకారెడ్డి


కంగ్టి మండలంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న ప్రత్యేకాధికారి జుబేర్

# అర్హులందరూ దరఖాస్తు చేసుకోవాలి

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి
- సంగారెడ్డి జిల్లాలో కొనసాగుతున్న 'ప్రజాపాలన'
- దరఖాస్తు ఫారాలు లేక ఇబ్బందులు

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన కార్యక్రమం జిల్లాలో మూడోరోజు శనివారం కొనసాగింది. ఆరు గ్యారెంటీల అమలులో భాగంగా ప్రజల నుంచి అభయహస్తం దరఖాస్తులను అధికారులు స్వీకరించారు. గ్రామ, వార్డుసభల వద్ద దరఖాస్తుదారులకు ఎలాం టి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. పలు గ్రామాలు, పట్టణాల్లో కొనసాగుతున్న ప్రజాపాలన కార్యక్రమాన్ని ఉన్నతాధికారులు పరిశీలించి పలు సూచనలు చేశారు. అర్హులైన ప్రతిఒక్కరికీ సంక్షేమ పథకాలను అందజేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదని ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి అన్నారు. భారతీనగర్ డివిజన్‌లోని ఎల్‌ఐజీ వార్డు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రజాపాలన కేంద్రాన్ని కార్పొరేటర్ సింధూఆదర్శ్‌రెడ్డితో కలిసి ఎమ్మెల్యే సందర్శించారు.

–నమస్తే నెట్‌వర్క్, డిసెంబర్ 30


రాయికోడ్ మండలం మహ్మదాపూర్‌లో దరఖాస్తులను పరిశీలిస్తున్న జిల్లా కార్పొరేషన్ ఈడీ జగదీశ్


బొల్లారంలో ప్రజల నుంచి దరఖాస్తులను స్వీకరిస్తున్న చైర్‌పర్సన్ రోజాబాల్‌రెడ్డి, కమిషనర్ సంగారెడ్డి


సదాశివపేట మండలం పెద్దాపూర్‌లో మాట్లాడుతున్న డీసీసీ అధ్యక్షురాలు తూర్పు నిర్మలారెడ్డి


కోహీర్ మండలం వెంకటాపూర్ గ్రామంలో దరఖాస్తులు స్వీకరిస్తున్న అధికారులు

# రాజీయే రాజమార్గం

సంగారెడ్డి, డిసెంబర్ 30: కక్షిదారులకు సత్వర న్యాయం అందించేందుకు జాతీయ లోక్‌అదాలత్‌లు ఉపయోగపడుతాయని సంగారెడ్డి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ప్రభాకర్‌రావు అన్నారు. శనివారం సంగారెడ్డిలోని జిల్లా కోర్టు ఆవరణలో లోక్‌అదాలత్‌ను జిల్లా ప్రధాన న్యాయమూర్తి జ్యోతి వెలిగించి ప్రారంభించారు. మోటరు వాహనాల ప్రమాదాల నిర్వాసితులకు పరిహారం చెక్కులను ప్రధాన న్యాయమూర్తి అందజేశారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి మాట్లాడుతూ లోక్ అదాలత్‌లో 13,986 కేసులు పరిష్కారం చేసి బాధితులకు రూ.11,11,35,649 కోట్ల పరిహారం అందించామన్నారు. భూపరిహారం కేసుల్లో బాధితులకు రూ.7,21,35,649 కోట్ల పరిహారాన్ని ఇప్పించారు.

## జహీరాబాద్‌లో 240 కేసులు పరిష్కారం

జహీరాబాద్, డిసెంబర్ 30 : జహీరాబాద్ కోర్టు ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించి పలు కేసులు పరిష్కారం చేశారు. లోక్ అదాలత్‌లో సీనియర్ కోర్టు విభాగంలో 1 సివిల్, 28 బ్యాంకు కేసులు పరిష్కారం చేశారు. జూనియర్ సివిల్ కోర్టు విభాగంలో సివిల్ 4 కేసులు, క్రిమినల్ 37 కేసులు, 14 సెకండ్ క్లాస్ కేసులు, 80 అడ్మిషన్ కేసులు, 75 ఎక్సైజ్ కేసులు, ఒక ఎస్టీసీ కేసు పరిష్కారం చేశారు. కార్యక్రమంలో జహీరాబాద్ సీనియర్ సివిల్ జడ్జి సూరికృష్ణ, న్యాయవాదులు, సీఐలు, ఎస్సై పాల్గొన్నారు.

## ఖేడ్‌లో 873 కేసుల పరిష్కారం

నారాయణఖేడ్, డిసెంబర్ 30 : దీర్ఘకాలిక సత్వర పరిష్కారం కోసమే లోక్‌అదాలత్ నిర్వహిస్తున్నట్లు నారాయణఖేడ్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీధర్ మందని అన్నారు. శనివారం నారాయణఖేడ్ మున్సిఫ్ కోర్టులో లోక్ అదాలత్‌ను నిర్వహించి, 873 కేసులు పరిష్కరించారు.

## అక్రమ మద్యం పట్టివేత

మునిపల్లి, డిసెంబర్ 30 : గోవా నుంచి హైదరాబాద్ అక్రమంగా తరలిస్తున్న అక్రమ మద్యాన్ని ముంబయి జాతీయ రహదారి డెక్కన్ టోల్‌ప్లాజా వద్ద ఎక్సైజ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేపట్టగా, 46.75లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు ఎక్సైజ్ సీఐలు గాయత్రి, మధుబాబు తెలిపారు. శనివారం మండలంలోని కంకోల్ శివారులో గల టోల్‌ప్లాజా వద్ద వాహనాల తనిఖీలు నిర్వహించే క్రమంలో అనుమానంతో కర్ణాటక నుంచి హైదరాబాద్ వైపు వెళ్తున్న వాహనాన్ని తనిఖీ చేయగా, మద్యం లభించినట్లు తెలిపారు. నాలుగు వ్యక్తులను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. తనిఖీల్లో ఎక్సైజ్ ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్మాణరంగంలో అగ్రగామి హైదరాబాద్

రామచంద్రాపురం,డిసెంబర్ 30 : నిర్మాణరంగంలో హైదరాబాద్ దూసుకుపోతుందని, తెల్లాపూర్, కొల్లూర్ ప్రాంతాలు విదేశాల మాదిరిగా తలపిస్తున్నాయని కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. శనివారం తెల్లాపూర్ మున్సిపాలిటీ కొల్లూర్‌లోని ఓఆర్‌ఆర్ ఎగ్జిట్ 2 సమీపంలో ఈ ఇన్‌ఫ్రా నిర్మాణ సంస్థ ఎలిగాంట్ నివాస ప్రాజెక్టు బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమానికి హాజరయ్యారు. అంతకుముందు ప్రాజెక్టు ఎండీ రమేశ్‌రెడ్డి, డైరెక్టర్లు ప్రసాద్‌రెడ్డి, వెంకట్రామ్‌రెడ్డి, స్నేహిత్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి బ్రోచర్‌ను ఆవిష్కరించారు. 2011లో ప్రారంభమైన ఈ ఇన్‌ఫ్రా సంస్థ హైదరాబాద్ నలుదిక్కులా ఎన్నో విజయవంతమైన ప్రాజెక్టులు పూర్తిచేసి వినియోగదారుల మన్ననలు పొందిందన్నారు.

# కొనసాగని ప్రజాపాలన

### -వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాకాలో పంచాయతీ కార్యాలయానికి తాళం

మునిపల్లి, డిసెంబర్ 30: కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన కార్యక్రమం మూడురోజులు కాకముందే మండలంలోని కల్లపల్లి–బేలూర్ పంచాయతీ కార్యాలయానికి తాళం వేశారు. వివరాల్లో వెళ్తే.. మండలంలోని కల్లపల్లి–బేలూర్ పంచాయతీ కార్యాలయానికి ప్రజాపాలనలో భాగంగా ప్రజలు శనివారం దరఖాస్తులు చేసుకునేందుకు వస్తే తాళం ఉండడంతో చేసేదేమిలేక తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. దరఖాస్తు ఫారాలు లేక ప్రజలు ఇబ్బంది పడ్డారు. వైద్యారోగ్య శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ఇలాకాలో పరిస్థితి ఈ విధంగా ఉందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

## వీధిదీపాలను ప్రారంభించిన ఎమ్మెల్యే గూడెం


వీధిదీపాలను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

అమీన్‌పూర్, డిసెంబర్ 30: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని నవ్య చౌరస్తా నుంచి మున్సిపల్ కార్యాలయం వరకు రూ.65లక్షల హెచ్ఎండీఏ నిధులతో ఏర్పాటు చేసిన 108 వీధిదీపాలను ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, సీనియర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు పనులు విస్తరించండి

సంగారెడ్డి, డిసెంబర్ 30: రోడ్డువిస్తరణ పనులు చేపట్టాలని ప్రజాపాలనలో అధికారులకు ఫోరమ్ ఫర్ బెటర్ సంగారెడ్డి అధ్యక్షుడు శ్రీధర్ మహేంద్ర విన్నవించారు. శనివారం పట్టణంలోని 13వ వార్డులో ఏర్పాటు చేసిన ప్రజాపాలనలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. మల్కాపూర్ చౌరస్తా నుంచి ఇందిరాకాలనీ, రాజంపేట జంక్షన్ వరకు బీటీరోడ్డును విస్తరించి మరమ్మతులు చేయాలని కోరారు. ఫోరమ్ నాయకుడు మహేశ్ పాల్గొన్నారు.

# అయ్యప్ప పడిపూజకు హాజరైన ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి


అయ్యప్పమహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

హత్నూర, డిసెంబర్ 30 : మండలంలోని తాహెర్ఖాన్‌పేటలో నిర్వహించిన అయ్యప్పస్వామి మహాపడిపూజ కార్యక్రమానికి ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి హాజరై ప్రత్యేక పూజలు చేశారు. గ్రామ సర్పంచ్ చంద్రాగౌడ్ గృహంలో ఏర్పాటుచేసిన అయ్యప్ప మహాపడిపూజలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో మెదక్ జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ చంద్రాగౌడ్, ఎంపీపీ నర్సింహులు, జడ్పీటీసీ ఆంజనేయులు, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, శివశంకర్‌రావు, రామచంద్రారెడ్డి, రాజేందర్, రవీందర్‌నాయక్, కృష్ణ, రమేశ్‌నాయక్, శ్రీకాంత్, సురేందర్‌రెడ్డి, ఇంద్రసేనారెడ్డి పాల్గొన్నారు.

**సర్పంచ్‌కు పరామర్శ**

హత్నూర సర్పంచ్ వీరస్వామిగౌడ్ ఇటీవల అనారోగ్యానికి గురి కాగా, మాజీ ఎమ్మెల్యే మదన్‌రెడ్డి శనివారం ఇంటికి వెళ్లి పరామర్శించారు. ఆయన వెంట సర్పంచులు రాంరెడ్డి, సుధాకర్, శ్వేతాబుచ్చిరెడ్డి, నాయకులు ఆసిఫ్, యాదయ్య, పోచయ్య, రాజు, లింగం ఉన్నారు.

## సిద్ధి వినాయక ఆలయంలో పూజలు

న్యాల్‌కల్, డిసెంబర్ 30 : మండలంలోని రేజింతల్ శివారులో స్వయంభూవుడిగా వెలిసిన సిద్ధివినాయక ఆలయం భక్తులతో సందడిగా మారింది. సంకష్ట హర చతుర్థి దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఉదయం నుంచి పూజారులు స్వామి వారిని అభిషేకం, హారతి తదితర పూజలు నిర్వహించారు. భక్తులు పెద్దసంఖ్యంలో తరలివచ్చి స్వామివారికి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. మండలంలోని హద్నూర్‌లోని వరసిద్ధివినాయక, చీకూర్తి గ్రామంలోని సిద్ధి వినాయక ఆలయాల్లో సంకష్ట హర చతుర్థి వేడుకలు నిర్వహించారు. భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**హుగ్గెల్లిలో మల్లికార్జునస్వామి జాతర**

జహీరాబాద్, డిసెంబర్ 30 : మండలంలోని హుగ్గెల్లి గ్రామంలో శనివారం మల్లికార్జునస్వామి ఉత్సవాలు ప్రారంభమయ్యాయి. వేదపండితులు స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

यूको बैंक (भारत सरकार का उपक्रम) యూకో బ్యాంక్ (భారత ప్రభుత్వరంగ సంస్థ)
కూకట్‌పల్లి శాఖ (1906), MIG # 298, రోడ్ నం. 4, KPHB కాలనీ, హైదరాబాద్ - 500072. టెలిఫోన్: 040-23055842/23057842, మొబైల్ నం. 7815894995

**ఇ–వేలం అమ్మకం ప్రకటన (SARFAESI చట్టం 2002 క్రింద)**

**స్థిరాస్తి అమ్మకం కొరకు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 9(1) క్రింద 15 రోజుల ప్రకటన**

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్ రూల్స్ 2002)లోని రూల్స్ 5,6,7,8 & 9తో చదుబడే సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 (SARFAESI యాక్ట్) క్రింద బ్యాంక్‌కు తనఖాపెట్టిన స్థిరాస్తి వేలం అమ్మకం. బ్యాంక్ బకాయి రాబట్టుకొనుట కొరకు "ఎక్కడ ఎలా ఉన్నవి అక్కడ అలా" ప్రాతిపదికన దానిని విక్రయించు హక్కుతో దిగువ తెలిపిన రుణగ్రహీతల ఖాతాలలో సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002లోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేసిన నోటీసుకు అనుగుణంగా అధీకృత అధికారి దిగువ ఆస్తిని స్వాధీనం చేసుకున్నారు.

**రుణగ్రహీత పేరు:** M/s **ప్రసాద్ మోటార్స్, యజమాని & హామీదారు:** శ్రీ మెండు ప్రసాదరావు, రిజిస్టర్డ్ ఆఫీస్ చిరునామా : ప్లాట్ నం. 25, సర్వే నం. 91, టెలికాం నగర్, గచ్చిబౌలి, హైదరాబాద్, పిన్ కోడ్–500032.
**బకాయి మొత్తం:** మా **డిమాండ్ నోటీసు తేది:** 27.05.2022 మరియు **స్వాధీనతా ప్రకటన తేది:** 05.09.2022 ప్రకారం 28.12.2023 నాటికి **రూ. 126,75, 544.27/–** + 31.12.2021 నుండి వడ్డీ మరియు ఛార్జీలు.

**స్థిరాస్తుల వివరణ**

**ఆస్తి నం.1: శ్రీ మెండు ప్రసాద రావు** పేరున గల డాక్యుమెంట్ నం. 2513/2014 ప్రకారం నమోదైన, సంగారెడ్డి సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో GP క్రింద మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, ఇంద్రకరణ్ గ్రామం వద్ద గల 1504.98 చ.మీటర్లకు సమానమైన 1800 చ.గజాలు (మొత్తం – తొమ్మిది ప్లాట్లు & ఒక్కొక్క ప్లాట్ విస్తీర్ణం 200 చ.గజాలు) మొత్తం విస్తీర్ణం, సర్వే నం. 105/AA/1లో నంబర్లు 35,36,37,38,39,43,44,45 మరియు 46 కలిగిన ఖాళీ ప్లాట్ యావత్తు మరియు **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 42 మరియు 40, **దక్షిణం:** ప్లాట్ నం. 34 మరియు 47, **తూర్పు:** 30అ. వెడల్పు రోడ్, **పడమర:** 30అ. వెడల్పు రోడ్.

**రిజర్వు ధర : రూ. 1,36,80,000/- బయానా : రూ. 13,68,000/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 50,000/-**

**ఆస్తి నం.2:** శ్రీ మెండు ప్రసాదరావు పేరున గల నర్సాపూర్ వద్ద సబ్–రిజిస్ట్రార్ ఆఫీస్‌లో డాక్యుమెంట్ నం. 2410/2015 ప్రకారం నమోదైన, రిజిస్ట్రేషన్ సబ్–జిల్లా నర్సాపూర్, ఇంద్రకరణ్ గ్రామ పంచాయతీ క్రింద మెదక్ జిల్లా, సంగారెడ్డి మండలం, ఇంద్రకరణ్ గ్రామం వద్ద గల 252 చ.గజాలు లేదా 210.69 చ.మీటర్ల విస్తీర్ణం, ప్లాట్ నం. 54, సర్వే నం. 105/AA/1లో ఖాళీ స్థలం యావత్తు. **సరిహద్దులు: ఉత్తరం:** 33 అ.వెడల్పు రోడ్, **దక్షిణం:** పొరుగువారి భూమి, **తూర్పు:** ప్లాట్ నం.53, **పడమర:** ప్లాట్ నం. 55

**రిజర్వు ధర : రూ. 19,15,000/- బయానా : రూ. 1,91,500/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 25,000/-**

**వేలం తేది & సమయం: 26-01-2024 మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య**

**ఆస్తి తనిఖీ తేది: 22-01-2024న ఉ॥ 9.00 గం. నుండి ఉ॥ 11.00 గం. మధ్య**

**బయానా డిపాజిట్ (EMD) దాఖలుకు ఆఖరి తేది: 25-01-2024న సా॥ 4.00 గం. వరకు**

అమ్మకం యొక్క సవివరమైన నియమ నిబంధనల కొరకు బ్యాంక్ వెబ్‌సైట్ **https://www.ucobank.com** దర్శించండి. అమ్మకం వెబ్‌సైట్ **https://mstcecommerce.com/auctionhome/ibapi/index.jsp** వద్ద ఏర్పాటు చేసిన ఇ–వేలం ప్లాట్‌ఫారం ద్వారా **26-01-2024న మ॥ 1.00 గం. నుండి సా॥ 5.00 గం. మధ్య** దిగువ సంతకందారుచే నిర్వహించబడుతుంది. కాగోరు బిడ్డర్లు సంప్రదించండి. బ్రాంచ్ మేనేజర్, యూకో బ్యాంక్, కూకట్‌పల్లి శాఖ, హైదరాబాద్–500 085.

**తేది: 30-12-2023, ప్రదేశం: హైదరాబాద్** **సం/– అధీకృత అధికారి, యూకో బ్యాంక్.**